నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

మంగళవారం 31 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 31, 2023 | WANAPARTHY | పేజీలు : 12 PAGES



బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల యువకులు,మహిళలతో మంత్రి నిరంజన్‌రెడ్డి

# అభివృద్ధే నా ఎజెండా

- జిల్లాను రాష్ట్రంలో ముందువరుసలో నిలపాలన్నదే లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన వనపర్తి, పెద్దమందడి మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు
- మంత్రి సింగిరెడ్డికే మద్దుతు తెలిపిన ఎర్రగడ్డతండావాసులు

'అభివృద్ధే నా జెండా.. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ముందు వరుసలో నిలపాలన్నది నా లక్ష్యం.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని జిల్లా అభివృద్ధికి వందశాతం పునాదులు వేశాను'..అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలో మంత్రి నివాసంలో 4వ వార్డుకు చెందిన మునికుమార్, బాలరాజు ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, అలాగే పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మరో 30మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే పెద్ద మందడి మండలంలోని బలిజపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగడ్డతండా వాసులు మంత్రి నిరంజన్‌రెడ్డికి సంపూర్ణంగా మద్దుతు ప్రకటిస్తున్నామని తీర్మానం చేశారు.

-వనపర్తి /పెద్దమందడి, అక్టోబర్ 30

8

# సన్నబియ్యం పంపిణీకి సన్నద్ధం

- వచ్చే ఏప్రిల్ నుంచి శ్రీకారం
- జిల్లాలో 1.57 లక్షల తెల్లకార్డులు
- ప్రతి నెలా 2500 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా
- నిరుపేదల మోములో ఆనందం

4లో..



పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తున్నది. సన్నరకాల సాగును ప్రోత్సహించడం ద్వారా నిరుపేదలందరికీ బియ్యం పంపిణీని చేయాలన్న లక్ష్యం తో సీఎం కేసీఆర్ అన్నపూర్ణ పథకాన్ని ప్రకటించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు రూపాయికి కిలో బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటి వరకు రైతుల ద్వారా సోన, సన్న రకాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నప్పటికీ ప్రజలకు మాత్రం దొడ్డు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నది. ఇప్పటికే బడుల్లో విద్యార్థులకు సన్నబియ్యం ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలోని నిరుపేదలందరికీ పంపిణీ చేయాలని నిర్ణయించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. వనపర్తి జిల్లాలోని 5,16,955 మంది సన్నబియ్యం పథకంలో లబ్ధిపొందనున్నారు.

-వనపర్తి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)

## నామినేషన్ స్వీకరణ

# ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి

- అక్టోబర్ 31 వరకు వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి
- రాష్ట్ర ఎన్నికల అధికారి నితీశ్ వ్యాస్
- సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాట్లు
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

8




వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, చిత్రంలో ఎస్పీ రక్షితామూర్తి, జిల్లా అధికారులు

వివరాలు 4లో..

- వరుసగా కారెక్కుతున్న నేతలు
- మొన్న రావుల.. నిన్న నాగం.. చంద్రశేఖర్, ఎర్రశేఖర్
- చల్లారని అసమ్మతి సెగలు
- మహబూబ్‌నగర్‌లో డీసీసీ కార్యాలయంపై దాడి
- ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్
- బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణలు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ గూటికి చేరేందుకు వివిధ పార్టీల నేతలు క్యూ కడుతున్నారు. దీంతో కాంగ్రెస్‌లో హస్త రేఖలు చెదురుతుండగా.. కమలంలో కల్లోలం మొదలైంది.. టీడీపీ దుకాణం పూర్తిగా మూతబడింది.. వరుసగా కారెక్కుతున్న నేతలతో గులాబీ పార్టీ గుబాళిస్తుండగా.. ప్రతిపక్ష పార్టీలు ఖాళీ అవుతున్నాయి. మొన్న రావుల చంద్రశేఖర్ రెడ్డి.. నిన్న నాగం జనార్దన్‌రెడ్డి, పీ.చంద్రశేఖర్, ఎర్రశేఖర్ బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపులో పార్టీని నమ్ముకొని ఉన్న వారిని కాదని.. కొత్తగా వచ్చిన ప్యారాచూట్ నేతలకు టికెట్లు కేటాయించడంతో అసమ్మతి భగ్గుమన్నది. దీంతో టీపీసీసీ చీఫ్ రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ పలువురు బయటకు వచ్చారు. మరికొందరు వారి వారి అనుచరవర్గాలతో సమావేశాలు నిర్వహించుకొని భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం పాలమూరు డీసీసీ కార్యాలయంపై దాడి జరిగింది. దేవరకద్ర సీటు ప్రదీప్‌గౌడ్‌కు కేటాయించకపోవడంతో అతడి అనుచరుల్లో ఆక్రోశం కట్టలు తెంచుకున్నది. ఇలా ఉమ్మడి జిల్లాలో పొలిటికల్ హీట్ పెరగగా.. బీఆర్ఎస్‌కు మరింత అనుకూలంగా సమీకరణాలు మారుతున్నాయి.

– మహబూబ్‌నగర్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



# కారు.. జోరు

## గులాబీ గూటికి ప్రతిపక్ష నేతల క్యూ



- చెదురుతున్న 'హస్త'రేఖలు
- కమలంలో మొదలైన కల్లోలం
- మూతబడిన టీడీపీ దుకాణం